


పది పరీక్షకు 1303 మంది గైర్హాజరు



కొత్తచెరువు, మార్చి 26: జిల్లావ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన పదో తరగతి బయలాజికల్ సైన్స్ పరీక్షకు 1303 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డీఈఓ మీనాక్షి తెలిపారు. 25,733 మంది విద్యార్థులకుగాను 1303 మంది గైర్హాజరయ్యారు. 24,430 మంది పరీక్షలు రాశారన్నారు. దీంతో 95శాతం హాజరు నమోదైందని ఆమె తెలిపారు.

సూర్య, చంద్రప్రభలపై శ్రీవారు



చంద్రప్రభపై శ్రీవారు

ఆంధ్రజ్యోతి ఖాద్రీశుడి బ్రహ్మోత్సవం March 19 - April 2 8వ రోజు

కదిరి, మార్చి 26: పట్టణంలో వెలసిన ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారు సూర్య, చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. పగటికి అధిపతి సూర్యుడు. రేయికి రాజు చంద్రుడు. రేయింబవళ్ల కాలాధీనాలనీ, వాటితోపాటు సమస్త విశ్వానికి తానే అధిపతినని చాటి చెప్పేలా లక్ష్మీ నారసింహుడు మంగళవారం సూర్యప్రభ, చంద్రప్రభలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్యపూజాహోమం అనంతరం సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో స్వామి ఊరేగారు. సంధ్యాసమయంలో చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. విద్యుత్‌దీపాలు, రంగురంగుల పూలతో అలంకరించిన వాహనాలను అధిరోహించిన శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీవారు ఉత్సవానికి ముందు భాగంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ఉత్సవానికి హాజరైన భక్తులు

నేడు మోహినీ ఉత్సవం

శ్రీఖాద్రీశుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీవారు మోహినీ అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ఉత్సవాన్ని చూడడానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. స్వామి వారి వెనుక భాగంలో ఉన్న వాలు జడ ఉత్సవంలో ప్రత్యేకం. కదిరి మల్లెలు ఈ ఉత్సవంలో గుభాళించనున్నాయి.



సూర్యప్రభ వాహనంపై దర్శనమిస్తున్న నారసింహుడు

అధికార పార్టీ కొత్త ఎత్తు


- ఇతర ప్రాంతాలకు వెళ్లినవారికి పిలుపు
- నేర చరితులకు స్వాగతాలు
- వారి ద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందే కుయుక్తులు
- షెడ్యూల్ వచ్చి 10 రోజులైనా కనిపించని బైండోవర్లు



రౌడీలూ రండి..!

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొంతమంది అధికార పార్టీ నేతలు అడ్డదార్లు తొక్కేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. పలు కుయుక్తులు పన్నుతున్నారు. ఇప్పటికే ఇష్టారాజ్యగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. బరి తెగించి వ్యవహరించేందుకు తమకు అనుకూలమైన వలంటీర్లు, కిందిస్థాయి సిబ్బందిని ఉసి గొలుపుతున్నారు. ఇప్పటికే కొంతమంది వలంటీర్లను అడ్డుపెట్టుకుని ఓటర్లకు తాయిలాలు ఇస్తున్నారు. దీంతోపాటు పండుగలు, పబ్బాలు అంటూ మరో రకంగా అధికార పార్టీ నేతలు.. ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. కానుకల పేరుతో ఉద్యోగులకు వల వేస్తున్నారు. యథేచ్ఛగా కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. ఇది చాలదన్నట్లు కొంతకాలం క్రితం సొంత ప్రాంతాలను విడిచి బయటకు వెళ్లి రాజకీయ ముసుగు వేసుకున్న రౌడీలను తమకు అనుకూలంగా పనిచేఇంచుకునేందుకు వెనక్కు పిలుచుకుంటున్నారు. వారిపై పలు కేసులున్నా పోలీసులు మాత్రం అవేవీ పట్టనట్లు వంగి.. వంగి.. వారికే సలాములు కొడుతున్నారు. ఇది పరోక్షంగా అధికార పార్టీకి అనుకూలం చేయడమేనంటూ ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. గతంలో అనేక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించినవారు చాలామంది జిల్లా వదిలి వెళ్లిపోయారు. వీరంతా వేర్వేరుచోట్ల తలదాచుకుని జీవనం సాగిస్తున్నారు. అక్కడ కూడా దందాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అటువంటి వారు ప్రస్తుతం అధికార పార్టీతో అంటకాగుతున్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కొందరిని తిరిగి సొంత నియోజకవర్గాలకు పిలిపించుకుంటున్నట్లు తెలుస్తోంది.

- హిందూపురం



పించి

కవాతుతో సరి...

ఎన్నికల నిర్వహణలో పోలిసింగ్ పాత్ర అత్యంత కీలకం. పల్లెల్లో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి చరిత్ర పరిశీలించాల్సి ఉంటుంది. గతంలో తలెత్తిన హింసాత్మక ఘటనల వివరాలు తెలుసుకోవాలి. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అవాంచనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ఠ భద్రతాచర్యలు చేపట్టాలి. ఇందులో భాగంగా రౌడీలు, రౌడీషీట్ నమోదైనవారు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినవారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి. వీరిని తరచూ పోలీసు స్టేషన్‌కు పిలి కౌన్సెలింగ్ ఇవ్వాలి. బైండోవర్ కూడా చేయాలి. గతంలో ఎన్నికలకు మూడు నెలల ముందే ఇలాంటి వారిని బైండోవర్ చేసి, హెచ్చరికలు జారీ చేసేవారు. ఈసారి జిల్లాలో పోలీసులు ఈ తరహా ప్రక్రియ ఇంకా అమలు చేస్తున్నట్లు కనిపించలేదు. కేంద్ర బలగాలతో కవాతుచేసి సరిపెడుతున్నారు. అదికూడా మండల కేంద్రాలు, పట్టణాలకే పరిమితం చేశారు. అలాకాకుండా గతంలో ఎన్నికల సందర్భంగా అవాంచనీయ ఘటనలు తలెత్తిన పల్లెల్లో కూడా కవాతు చేయాలి. సరిహద్దుల్లో అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ తనిఖీలు పకడ్బందీగా నిర్వహించలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీ నేతలు వారికి కావాల్సిన పనులు ఈ చెక్‌పోస్టుల మీదుగా సజావుగా సాగిస్తున్నారన్నది బహిరంగ రహస్యమే.



అధికార పార్టీ కుయుక్తులు



ఎన్నికల వేళ అధికార వైసీపీ కుయుక్తులు పన్నుతోంది. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తగ్గించుకోలేక అధికార పార్టీ ఐదేళ్లుగా చేసిన దౌర్జన్యాలు, దోపిడీలు, భూదందాలు, పంచాయితీలను చూసి, సామాన్యులు విసిగిపోయారు. ఈ పరిస్థితుల్లో ఎలాగైనా పరువు నిలబెట్టుకోవాలని అధికార పార్టీ భావిస్తోంది. అందులో భాగంగా రకరకాల కుయుక్తులు పన్నుతోంది. రోజుకో రకంగా ముందుకెళ్తోంది.

వారికి మళ్లీ పిలుపు

హిందూపురం, పెనుకొండ ప్రాంతాల్లో జిల్లాలో పేరుమోసిన రౌడీషీటర్లు, అనేక నేరాలకు పాల్పడిన వారిని తెలుగుదేశం హయాంలో జిల్లా దాటించారు. వారు ఇతర ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. అధికార పార్టీకి అలాంటి నేరస్తులు గుర్తొచ్చినట్లు తెలిసింది. వారిని ఎన్నికల్లో ఉపయోగించుకునేందుకు మళ్లీ సొంతూళ్లకు రావాలని పిలుపునిచ్చారు. హిందూపురానికి చెందిన ఓ వ్యక్తి రాజకీయ పార్టీ అండతో పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు పోలీసు రికార్డుల్లోకెక్కాడు. అతడు ఎన్నికల సమయంలో మాత్రమే ఇక్కడకు వచ్చి అధికార పార్టీకి పనిచేస్తుంటాడు. సాధారణంగా సొంతూరైనా అప్పుడప్పుడు మాత్రమే వచ్చిపోయేవాడు. ఎన్నికలు దగ్గరపడటంతో ఇక్కడే మకాంవేశాడు. అంతటితో ఆగకుండా సొంత సామాజికవర్గానికి చెందిన నాయకులు, ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలకు ఫోన్లు చేసి, అధికార పార్టీకి సహకరించాలని కోరుతున్నట్లు సమాచారం. ఈయనతోపాటు మరికొంతమంది పట్టణానికి చెందినవారు ఇతర ప్రాంతాల్లో ఉన్నారు. పలు నేరాలకు పాల్పడి హిందూపురం వదిలారు. వారంతా ఎన్నికల ముందు హిందూపురానికి చేరుకున్నారు. పెనుకొండ నియోజకవర్గంలో కూడా ఇలాంటివారు చాలామందే ఉన్నారు. ఎన్నికలకు ముందు సొంతూళ్లకు చేరుకుని అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.



బైండోవర్లు ఎక్కడ?

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి పదిరోజులైనా బైండోవర్ల ఊసేలేదు. సాధారణంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలి. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కృషి చేయాల్సి ఉంటుంది. ఎన్నికల్లో పోలిసింగ్‌ది బృహత్తర బాధ్యత. పల్లెల్లో రౌడీషీటర్ల చరిత్ర, వారి నేరాలు, అసాంఘిక కార్యకలాపాలను ఆరాతీసి వారిపై ఓ కన్నేయాల్సి ఉంటుంది. గతంలో ఎన్నికల సందర్భంలో ఏయే నాయకుడు ఎలా వ్యవహరించాడో తెలుసుకోవాల్సి ఉంటుంది. అలాంటివారిని తరచూ స్టేషన్‌కు పిలిపించుకుని కౌన్సిలింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. చట్టవ్యతిరేక పనులు చేపట్టమని లిఖిత పూర్వకంగా వారి నుంచి హామీ తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడు కూడా కొంతమందిని సొంత పూచీకత్తుపై, మరికొంతమందిని జామీన్‌పై వదలాల్సి ఉంటుంది. వీరిపై పోలీసులు నిరంతర నిఘా పెట్టాలి. ప్రస్తుతం అలాంటి చర్యలు ఎక్కడా కనిపించలేదు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అటువంటివారిని గుర్తించి కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే ప్రశాంత వాతావరణంలో సామాన్యులు తమకు నచ్చినట్లు ఓటేసుకుంటారు.



బీవీకి పగ్గాలు

టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకం

విధేయతకు పట్టం



పుట్టపర్తి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బీవీ వెంకటరాముడిని అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న బీకే పార్థసారధిని హిందూపురం ఎంపీ అభ్యర్థిగా అధిష్ఠానం బరిలో నిలిపింది. ఈ నేపథ్యంలో బీవీ వెంకటరాముడిని జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. బీవీ వెంకటరాముడు టీడీపీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. 1999లో టీడీపీ అనంతపురం పట్టణ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2003లో ఉమ్మడి అనంత జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2004 నుంచి 2023దాకా ఉమ్మడి జిల్లా టీడీపీ కమిటీ ప్రచార కార్యదర్శిగా, జిల్లా మీడియా ఇన్‌చార్జిగా కొనసాగారు. 2022లో రాయలసీమ జోన్-5లో మీడియా ఇన్‌చార్జిగా ఎంపికయ్యారు. టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర, శంఖారావంలో మీడియా కోఆర్డినేటర్‌గా సమర్థవంతంగా పనిచేశారు. జిల్లాతోపాటు రాష్ట్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్న బీవీని జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆయన ఎంపికతో విధేయతకు పట్టం కట్టినట్లయింది. బలహీనవర్గాలే పునాదిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆనాడే బీసీలకు రాజకీయ, ఆర్థిక దన్నుతోపాటు చట్టసభల్లో ప్రాధాన్యత ఇచ్చారు. ఇదే వరంపర కొనసాగించిన టీడీపీ అధినేత చంద్రబాబు.. జిల్లా అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన బీవీని నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

విజయ దుందుభి మోగిస్తాం

కీలకమైన పార్టీ పదవి బీసీ వర్గానికి ఇవ్వడంతో పార్టీ.. బీసీలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందోనన్నది మరోసారి రుజువైంది. సాధారణ బీసీ కుటుంబం నుంచి వచ్చిన నన్ను పార్టీ గుర్తించి, జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత నారాలోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుతోపాటు నా నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు. అన్నివర్గాలను కలుపుకుని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి శాయశక్తులా కృషిచేస్తా.

- బీవీ వెంకటరాముడు

ఖాళీ బిందెలతో మహిళల నిరసన



గాంధీ బజార్‌లో ధర్నా చేస్తున్న మహిళలు

మడకశిరటౌన్, మార్చి 26: పట్టణంలో తాగునీటి సమస్యపై మహిళలు మంగళవారం ధర్నాకి దిగారు. స్థానిక గాంధీబజార్‌లో మహిళలు ఖాళీబిందెలతో రోడ్డుపై ధర్నా చేపట్టారు. పట్టణంలోని 12, 13, 14, 16 వార్డులు, సీసీబండ, నాగన్నకుంట తదితర కాలనీలకు నెల రోజులుగా నీరు సక్రమంగా సరఫరా కావట్లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఖాళీ బిందెలు చేతపట్టుకుని, రోడ్డుపై నిరసన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నగర పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి చొరవచూపుతామని నగర పంచాయతీ అధికారులు హామీ ఇవ్వడంతో శాంతించారు.

మరీ.. ఇంత మోసమా..!

గుట్టుగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు

మండిపడుతున్న రైతులు

మడకశిర రూరల్, మార్చి 26: రైతులకు విద్యుత్ అధికారులు నిలువునా మోసం చేస్తున్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించేందుకు వెళితే రైతులు తిరగబడుతున్నారు. బిగించవద్దని అడ్డుపడుతున్నారు. దీంతో విద్యుత్ అధికారులు దొంగ మార్గాన్ని ఎంచుకున్నారు. రైతులు లేని సమయంలో మోటార్లకు మీటర్లు బిగిస్తున్నారు. ఇలా మండలంలో చాలా గ్రామాల్లో చేస్తున్నారు. మండలవ్యాప్తంగా 4500 వ్యవసాయ బోరు బావులున్నాయి. నెల రోజులగా విద్యుత్ శాఖాధికారుల సహకారంతో కాంట్రాక్టర్లు.. రైతులకు తెలియకుండా వారి వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తున్నారు. మణూరు గ్రామానికి చెందిన మహిళా రైతు ఆదిలక్ష్మమ్మకు తెలియకుండా మంగళవారం ఆమె పొలంలోని వ్యవసాయ మోటారుకు మీటరు బిగించారు. విషయం తెలుసుకున్న ఆదిలక్ష్మమ్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ అధికారులు మీటరు తొలగించాలని కోరారు. లేదంటే తామే తొలగిస్తామని స్పష్టం చేశారు.

ఓల్టేజీ సమస్య పరిష్కారానికే..

ఓల్టేజీ సమస్య పరిష్కారానికే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తున్నాం. మండలంలో 4500 వ్యవసాయ మోటార్లకు విద్యుత్ కనెక్షన్లున్నాయి. మీటర్లు బిగిస్తే రైతులకు నిరంతరం విద్యుత్ అందించే వీలుంటుంది. ఇప్పటి వరకు 75 శాతం మోటార్లకు మీటర్లు బిగించాం.

- మహేంద్ర, విద్యుత్ ఏఈ, మడకశిర



మోటారుకు గుట్టుగా బిగించిన మీటరును చూపుతున్న రైతు ఆదిలక్ష్మమ్మ

ఉష్ణోగ్రతలు (మంగళ)	గరిష్ఠం	కనిష్ఠం
పుట్టపర్తి	38.0	23.0
కదిరి	37.0	22.0
ధర్మవరం	38.0	24.0
హిందూపురం	37.0	23.0
పెనుకొండ	38.0	23.0

ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి

కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి, మార్చి 26: ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు.. అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఎన్నికల నిర్వహణపై ఎస్పీ మాధవరెడ్డితో కలిసి మంగళవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 27 మంది అధికారులను వివిధ బృందాల్లో నోడల్ అధికారులుగా నియమించామన్నారు. పొరబాట్లకు తావివ్వకుండా రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. సమీక్షలో జేసీ అభిషేక్ కుమార్, డీఆర్‌ఓ కొండయ్య, రిటర్నింగ్ అధికారులు భాగ్యరేఖ, వంశీకృష్ణ, వెంకటశివసాయిరెడ్డి, గౌరీశంకర్, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.



సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



రంజాన్ వేళలు	ఇఫ్తార్	సెహరీ
పుట్టపర్తి	6.34 బుధవారం (సాయంత్రం)	4.57 గురువారం (ఉదయం)
కదిరి	6.31 బుధవారం (సాయంత్రం)	5.04గురువారం (ఉదయం)
ధర్మవరం	6.37 బుధవారం (సాయంత్రం)	5.01 గురువారం (ఉదయం)
హిందూపురం	6.35 బుధవారం (సాయంత్రం)	5.05గురువారం (ఉదయం)
పెనుకొండ	6.33 బుధవారం (సాయంత్రం)	5.02 గురువారం (ఉదయం)

రోడ్డు ప్రమాదాల్లో టెన్త్ విద్యార్థులకు గాయాలు

బుక్కపట్నం, మార్చి 26: జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పదో తరగతి విద్యార్థులు గాయపడ్డారు. మండలంలోని సిద్ధరాంపురం గ్రామానికి చెందిన విద్యార్థులు కృష్ణప్రసాద్, జస్వంత్, చరణ్‌తేజ, కృపాసాగర్ మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కేంద్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాశారు. అనంతరం స్వగ్రామానికి ఆటోలో బయల్దేరారు. గ్రామ సమీపాన ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని పుట్టపర్తి సత్యసాయి ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న డీఈఓ మీనాక్షి, ఆర్డీఓ భాగ్యరేఖ, బుక్కపట్నం తహసీల్దార్ భారతి ఆస్పత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు.



విద్యార్థిని పరామర్శిస్తున్న డీఈఓ

కాలికి కుట్లతో పరీక్ష..

తనకల్లు: పరాకువాండ్లపల్లికి చెందిన హేమంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి, అలాగే పదో తరగతి పరీక్షలు రాశాడు. మంగళవారం సైన్స్ పరీక్ష రాయడానికి పరీక్షాకేంద్రం ముందు ఉండగా.. కారు ఢీకొంది. వెంటనే స్నేహితులు, బంధువులు.. విద్యార్థిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టర్లు కుట్లు వేసి, కాలికి కట్టు కట్టారు. అక్కడి నుంచి విద్యార్థి నేరుగా పరీక్షాకేంద్రానికెళ్లాడు. అలాగే పరీక్ష రాశాడు.



గాయపడిన విద్యార్థిని పరీక్షాకేంద్రానికి తీసుకొస్తున్న దృశ్యం

ఈతూరి ఓటెవ్వరికి యేద్దాం?

సాధారణ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. గ్రామాల్లో రైతులు సైతం ఎలక్షన్ల గురించి చర్చించుకుంటున్నారు. టీడీపీ, వైసీపీ పాలనలో జరిగిన మంచి, చెడుల గురించి ఓ చింత చెట్టు కింద అరుగుమీద కూర్చొని ఇద్దరు ఇలా మాట్లాడుకుంటున్నారు.

అనంతపురం అర్బన్



నారప్ప : ఏం శీనప్పా.. పోయినసారి ఎలచ్చన్లప్పుడు మన రైతులకు అండగా ఉంటానని సెబితే నమ్మాం. ఒగ శాన్సు ఇయ్యండి అంటే యనకా ముందూ సూసుకోకుండా జగన్ పార్టీని గెలిపించాం. ఈతూరు ఎవురికి ఓట్లేద్దామంటావ్..?

శీనప్ప: ఏందప్పా అన్ని తెలిసీ నన్ను అడుగుతాండావ్! ఐదేండ్లు మనం పడిన కట్టాలు నీకు తెల్దాఏందీ. ఇంత అన్యాయం జరిగాక ఇంగా ఎవురికి ఓటేద్దామని అడుతాండావే !

నారప్ప: ఊరికే లేప్పా.. నువ్వేమంటావో కనుకుందామని అడిగినా.

శీనప్ప: లేదులే నారప్పా ఏమన్నా గాని సెంద్రబాబు ఉన్నప్పుడు టాక్టర్లు ఇచ్చాడు. గొర్రు, గుంటక, మడకలు... ఇంగా పనికొచ్చేవి శానా సబ్సిడీతో ఇచ్చాడు కదా. జగన్ అవన్నీ ఎత్తేశాడుగదా నీకు తెలిదా ఏందీ..?

నారప్ప: అంతే కాదురా సీనా.. వాన రాక వంటలు ఎండిపోతాంటే సెంద్రబాబే మన జిల్లాలోనే కూర్చోని రచ్చక తడులు అందించాడు కదరా మర్చిపోయినావా ఏందీ? డిప్పు, సింకర్లు అడిగోనోల్లందరకీ 90 శాతం సబ్సిడీతో ఇచ్చాడు కదా. ఎస్సీ, ఎస్టీ వోళ్లకైతే ఉద్దరగా ఇచ్చినాడు. ఇప్పుడు జగనొచ్చినంక ఏందీ ఈలేదు.

శీనప్ప: ఏమోరా.. నారప్ప జగన్ మాట్లు నమ్మి ఓట్లేత్తిమి... గానీ ఇంత మోసం సేత్తాడనుకోలేదురా.. మన రైతులకు ఏమీ పతకాలు ఈలేదు. ఊర్లోనే రైతు భరోసా కేంద్రం పెట్టి ఇత్తనాలు, ఎరువులు ఇత్తానన్నాడు. ఏంటివో పనికిరాన సెనిక్కాయ ఇత్తనాలు ఇచ్చినారు. ఎరువులకు లెక్కగట్టి ఎన్నాళ్లకోగాని ఈలేదు.

నారప్ప: ఈయప్ప ఒచ్చినంక ఇన్‌పుట్ సబ్సిడీ ఒగసారి గూడా ఈలేదు. ఇంచూరంచు గూడా ఎవురికో వాళ్లకు అనుకూలమనోళ్లకే ఇచ్చినారు. మనట్లావాళ్లకు అంతేలే.

శీనప్ప: అదికాదురా నారప్ప మన్న సుచ్చు ఒత్తి ఇడదల చేశానన్న ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ లెక్క నీ అకౌంట్లో పడిందా.. నాకేమో ఇంగా పల్లేదు.

నారప్ప : అదిగాదురా నువ్వు ఒగ మాట సెప్పు జగన్ సెప్పిన యా మాట నిలబెట్టుకున్నాడ్రా? అన్ని ఉత్త మాట్లే.

శీనప్ప: సూడు నారప్ప.. జగన్‌పార్టీ వోళ్లు ఓ పెద్ద ప్యాపరు తీసుకొచ్చి ఇవన్నీ ఇచ్చినాము కదా ఈతూరి మాకే ఓటెయ్యాళ్ల అని అడుగుతాండారు. ఏమీసెయ్యనోల్లకు ఎట్లరా మల్లా ఓటేసేది?


నారప్ప: వాళ్లు ఎన్ని సెప్పినా ఈతూరి ఎవురూ నమ్మరులేప్పా. ఇంగా ఎలచ్చన్లు రెన్నెల్లు ఉండాయి గదా అబ్బుడికి సూడచ్చులే. సరేలే బువ్వాకిలైతాంది పొయ్యొత్తా.

శీనప్ప: సర్లే నారప్ప పొయిరా. నేను ఇంటికిబోతా.

ఎన్నాళ్లీ దాహం..?



● మిడ్‌పెన్నార్ ప్రాజెక్టుపై వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం ● ఆగిపోయిన పనులు.. ● పల్లెలకు తప్పని నీటి కష్టాలు



ఎంపీఆర్ కట్టపైన నిర్మించిన నీటి సంపు

గార్లదిన్నె, మార్చి 26 : మండల పైభాగానే ఎంపీఆర్ జలాశయం. జలాశయం వద్దనే తాగునీటి ప్రాజెక్టు నిర్మాణం. తమ దాహం తీరనుందని సమీప గ్రామాల ప్రజలు ఎంతో సంతోషించారు. టీడీపీ హయాంలో తాగునీటి ప్రాజెక్టు పనులు ప్రారంభమై ఆఘమేఘాల పనులు సాగాయి. వైసీపీ హయాంలో పనులు నత్తనడకన సాగాయి. ఇప్పటి వరకు 80శాతం పనులు మాత్రమే జరగడంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. వైసీపీ ప్రభుత్వం కాలపరిమితి ముగుస్తున్నా ప్రాజెక్టును పనులు నేటికీ పూర్తికాకపోవడంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. తాగునీటి ప్రాజెక్టు పూర్తయ్యేదెన్నడు... గుక్కెడు నీరు అందేదెన్నడు... గ్రామీణ ప్రజల దాహం తీరేదెన్నడు.. అని నిప్పులు చెరుగుతున్నారు.

● మండలంలోని పలు గ్రామాలకు తాగునీటిని అందించి వారి దాహం తీర్చేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017వ సంవత్సరంలో ఎంపీఆర్ ఆనకట్టపై ప్రభుత్వం సుమారు రూ. 40 కోట్లతో మిడ్ పెన్నార్ తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఎంపీఆర్ డ్యాంలోని నీటిని ఫిల్టర్ చేసి సంపులు, వాటర్ ట్యాంకులు, పైపులైన్ల ద్వారా పలు గ్రామాల మీదుగా కల్లూరు వరకు తాగునీటి సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. అయితే ఆ ప్రాజెక్టు పనులు టీడీపీ హయాంలో వేగవంతంగా జరిగాయి. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టు పనులు చతికిలపడ్డాయి. నేటికీ ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదు. ఇప్పటికే ప్రాజెక్టు పనుల గడువును రెండు సార్లు పొడిగించినా పల్లె గొంతు ఎండక తప్పలేదు. విద్యుత్ అంతరాయం, పైపులైన్ల మరమ్మతులతో పల్లెల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. తాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయడంలో ఇటు కాంట్రాక్టర్లు... అటు అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. ఏటా వేసవిలో ఈ ప్రాజెక్టు పనులను సంబంధిత అధికారులు నామమాత్రంగా పరిశీలించడం ఆనవాయితీగా మారింది. పరిశీలనలతో అధికారులు కంటితుడుపు చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది... తాగునీటి సమస్య తీరుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారు.



పైపులైన్



ఎంపీఆర్ కట్టపై నిర్మిస్తున్న తాగునీటి ప్రాజెక్టు



ఎంపీఆర్‌లో ఫిల్టర్ సంపు

ప్రాజెక్టు పూర్తయితేనే దాహం తీరుతుంది..

చాంద్‌బాషా, కల్లూరు



ఎంపీఆర్ డ్యాం తాగునీటి ప్రాజెక్టు పూర్తయితేనే కల్లూరు ప్రజల దాహం తీరుతుంది. ఏటా వేసవిలో కల్లూరులో తాగునీటి సమస్య జఠిల మవుతోంది. ముఖ్యంగా కొండకింద నీటి సమస్య తీవ్రమవుతోంది. బిందెడు నీటి కోసం కొళాయిల వద్ద గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది. ప్రాజెక్టు పనులు మొదలు పెట్టి ఏళ్ళు గడుస్తున్నా నేటికి నీరు సరఫరా కాలేదు. ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేసి గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాలకుల వైఫల్యమే..

చిదంబరప్ప, పెనకచెర్ల



ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సాగునీరు, తాగునీరు ప్రాజెక్టుల పనులను ఆపడం సమంజసం కాదు. ఏళ్లు గడుస్తున్నా మిగిలిన 20శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేయలేకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అత్యవసరమైన తాగునీటి ప్రాజెక్టును రాజకీయ కోణంలో పరిగణించడం సబబుకాదు. ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రాజెక్టు పనులను పూర్తి చేసి ప్రజల మన్ననలు పొందాలి. తాగునీరు, సాగునీరుపై రాజకీయాలు చేయడం బాధాకరం. ఎన్నో గ్రామాల దాహార్తి తీర్చే ప్రాజెక్టు పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

కాంట్రాక్టర్లు స్పందించలేదు..

గంగాధరం, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్, అనంతపురం

తాగునీటి ప్రాజెక్టు 2019 సంవత్సరానికి పూర్తి కావాల్సి ఉంది. ఎన్నికల సమయానికి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి అయ్యాయి. పనులు చేసేందుకు మిగిలిన 20శాతం పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. పనులు సకాలంలో జరిగి ఉంటే ఇప్పటికే ప్రాజెక్టు పూర్తయ్యేది. బిల్లులు కూడా కొంతవరకు పెండింగ్ ఉన్నాయి. ఇప్పటికే ప్రాజెక్టు గడువును రెండేళ్లు పెంచాము. బిల్లులు రాక కాంట్రాక్టర్లు స్పందించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం.

కోడ్ ఉల్లంఘనలపై
కలెక్టర్ కొరడా

● 36 మంది వలంటీర్లపై వేటు

● ఇతరశాఖలకు చెందిన మరో 16మందిపైనా..



అనంతపురం టౌన్, మార్చి 26: ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై జిల్లా కలెక్టరు కొరడా ఝులిపిస్తున్నారు. మొదట్లో కొంత చూసీచూడనట్లు అధికారుల వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతూ వచ్చాయి. దీనిపై ఆంధ్రజ్యోతిలోనూ ప్రత్యేక కథనాలు ప్రచురించడం జరిగింది. అప్పటినుచి కలెక్టరు గౌతమి కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలు. ప్రచారాల్లో పాల్గొంటున్న వలంటీర్లు. డీలర్లు, సచివాలయ సిబ్బంది. ఐకేపీ సిబ్బందిపై చర్యలు చేపడుతూ వస్తున్నారు. ఇందు కు సంమందించి మంగళవారం కలెక్టరు వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు 36మంది వలంటీర్లపై చర్యలు తీసుకున్నట్లు కలెక్టరు తెలిపారు. మంగళవారం కూడా గుంతకల్ నియోజకవర్గంలో ఆరుగురు వలంటీర్లు. రాయదుర్గం నియోజకవర్గంలో 9మంది వలంటీర్లపై చర్యలు వేటు వేసినట్లు ఆమె వెల్లడించారు. వీరితో పాటు ఇతరశాఖలకు చెందిన మరో 16 మందిపైనా చర్యలు తీసుకున్నామనీ, ఇందులో డీలర్లు ఐదుగురు, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఏడుగురు, రెగ్యులర్ ఉద్యోగి ఒకరిపై చర్యలు తీసుకున్నట్లు కలెక్టరు తెలిపారు. ఇందులో కూడా మంగళవారం ముగ్గురు కాంట్రాక్ట్ ఉద్యోగులపై వేటు వేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉన్న 7,025 పోస్టర్లు, 3,312 బ్యానర్లు, 812 గోడలపై రాతలు తొలగించామన్నారు. ఇప్పటివరకు సీవిజిల్ యాప్‌ద్వారా 191 ఫిర్యాదులు వచ్చాయనీ, పరిశీలించి చర్యలు తీసుకున్నామని కలెక్టరు గౌతమి తెలిపారు.

ఒకే మండలంలో 9మంది తొలగింపు..

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహోన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో తొమ్మిదిమంది వలంటీర్లను తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి కుళ్లాయినాయుడు మంగళవారం తెలిపారు. మెట్టు విశ్వనాథ్‌రెడ్డి నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వలంటీర్లు పాల్గొన్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'వైసీపీ కోసం చట్టవిరుద్ధమైన ప్రచారం' శీర్షికతో ప్రచురితమైన వార్తపై స్పందించి వారిని తొలగించినట్లు తెలిపారు. సచివాలయం-1 పరిధిలో బడిగె వన్నూరుస్వామి, బంగి వన్నూరుస్వామి, శరణబసవ, హనుమంతు, భీమయ్య అలియాస్ అజయ్, వన్నేష్, సచివాలయం-2 పరిధిలో మోక నాగరాజు, అడివప్ప గారి ప్రసాద్, వాల్మీకి భాస్కర్‌లను తొలగించారు.

పుట్టపర్తిలో ముగ్గురు..

పుట్టపర్తి: వైసీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముగ్గురు వలంటీర్లను విధుల నుంచి తొలగించారు. మండల పరిధిలోని కప్పలబండలో వలంటీర్లు రత్నమ్మ, సరోజమ్మలను తొలగించినట్లు ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మూడోవార్డులో వలంటీరు రమణను మున్సిపల్ కమిషనర్ అంజయ్య విధుల నుంచి తొలగించారు.

ఇద్దరు ఎన్ఎంఆర్ ఉద్యోగుల సస్పెన్షన్

తాడిపత్రి టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎన్ఎంఆర్‌లు విధులు నిర్వహిస్తున్న జేసీ సూర్యనారాయణరెడ్డి, తిరుపాల్‌రెడ్డిలను మున్సిపల్ కమిషనర్ రాంమోహన్ మంగళవారం సస్పెండ్‌చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎన్ఎంఆర్‌లు పాల్గొనడంపై సస్పెండ్ చేసినట్లు కమిషనర్ తెలిపారు.

ఇద్దరు వలంటీర్ల రాజీనామా

కదిరిఅర్బన్, మార్చి 26: కదిరి మండలంలోని యాకాల చెరువుపల్లి కి చెందిన ఇద్దరు వలంటీర్లు తాము విధులనుంచి తప్పుకుంటున్నట్లు రాజీనామాపత్రాలను ఎంపీడీఓ ఆంజప్పకు మంగళవారం అందించారు. వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ట్రాక్టర్ల స్కాం..!





● రైతుల నుంచి లీజుకు తీసుకుని అక్రమంగా విక్రయం ● పులివెందుల వాసి కీలకపాత్ర ● పోలీసులకు ఫిర్యాదు ● మూడు ట్రాక్టర్ల స్వాధీనం?

తాడిమర్రి, మార్చి 26: భారీస్థాయిలో ట్రాక్టర్ల స్కాం వెలుగుచూసింది. రైతుల నుంచి ట్రాక్టర్లను లీజుకు తీసుకెళ్లి, అక్రమంగా అమ్ముకుంటున్న బాగోతం వెలుగులోకి వచ్చింది. తాడిమర్రి మాజీ సర్పంచ్ భర్త రామ్మోహన్ ఫిర్యాదు మేరకు రెండ్రోజుల క్రితం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. కేసులో ప్రధాన నిందితుడైన పులివెందులకు చెందిన భయారెడ్డి, నల్లచెరువు వాసి రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. తాడిమర్రి మండలంతోపాటు నల్లమాడ, తలుపుల, పుట్టపర్తి, గోరంట్ల, బత్తలపల్లి మండలాల రైతుల నుంచి ట్రాక్టర్లను లీజుకు తీసుకెళ్లి, వాటిని ఇతరులకు అమ్ముకున్నట్టుగా తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. పులివెందులకు చెందిన భయారెడ్డి.. తాడిమర్రి మండలంలో 11, అనంతపురం జిల్లా కణేకల్లులో దాదాపు 50, ఇతర మండలాల రైతుల నుంచి కూడా ట్రాక్టర్లను లీజుకు తీసుకున్నాడు. నెలకు రూ.24,900 లీజు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. గతేడాది సెప్టెంబరు నుంచి ఈ వ్యవహారం మొదలు పెట్టాడు. ఇందుకోసం దళారులను కూడా ఏర్పాటు చేసుకుని, వారికి నెలకు రూ.5వేలు ఇచ్చేలా మాట్లాడుకున్నాడు. జనవరి వరకు అందరికీ లీజు మొత్తాలు, కమీషన్ ఇచ్చాడు. ఆ తరువాత ఫోన్లు స్విచాఫ్ చేసుకున్నారు. భయారెడ్డితోపాటు అతడు ఏర్పాటు చేసుకున్న మనుషులు పరారయ్యారు. తాడిమర్రి మాజీ సర్పంచ్‌తోపాటు మరో ఆరుగురు రైతులు కేవలం మండల కేంద్రం నుంచి 11 ట్రాక్టర్లు, శివంపల్లి నుంచి రెండు లీజుకు ఇచ్చారు. కొత్త ట్రాక్టర్లు మాత్రమే లీజుకు తీసుకుంటామని కండీషన్ కూడా పెట్టారు. తాడిమర్రి మాజీ సర్పంచ్ కొత్తగా మరో ట్రాక్టర్ తెచ్చి మరీ జనవరిలో లీజుకిచ్చాడు. ఆ తరువాత నెల లీజు కూడా తీసుకోకుండానే భయారెడ్డి పరారయ్యాడు. ఆరునెలలకోసారి ట్రాక్టర్ కంతు రూ.60వేలు చెల్లించాల్సి ఉంటుందనీ, ప్రతినెలా రూ.25వేలు లీజు మొత్తం వస్తే అందులో రూ.20వేలు కంతులకుపోను మిగిలిన మొత్తం మిగులుతుందని రైతులు చెబుతున్నారు. లీజుకు తీసుకున్న వ్యక్తి ట్రాక్టర్లను తక్కువ ధరకే ఇతరులకు అమ్ముకున్నట్లు తెలిసింది. కొత్తగా ట్రాక్టర్‌ను కొనుగోలు చేయాలంటే రూ.8లక్షలు అవుతుంది. వడ్డీ, ఫైనాన్స్ ఖర్చులతో కలిపి రూ.10లక్షలదాకా అవుతోంది. ఈలెక్కన ఒక్కో రైతు రూ.లక్షల్లో మోసపోయారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. తాడిమర్రి ఎస్ఐ నాగస్వామి ఆధ్వర్యంలో ఆ బృందాలు గడిచిన రెండు రోజుల్లో నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. లీజుకిచ్చిన తాడిమర్రి రైతులు తమ ట్రాక్టర్లు ఎక్కడున్నాయో తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ట్రాక్టర్లు కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వారికి అమ్ముకున్నట్లు తెలిసింది.

పోలీసుల అదుపులో హత్యకేసు అనుమానితులు

నల్లమాడ, మార్చి 26: టీడీపీ నాయకుడి హత్యకేసులో అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మండలంలోని కుటాలపల్లికి చెందిన టీడీపీ నాయకుడు దుద్దుకుంట అమరనాథ్‌రెడ్డి సోమవారం హత్యకు గురైన సంఘటన తెలిసిందే. ఈ హత్యకేసులో అనుమానితులుగా ఉన్న ఓమహిళతో పాటు ముగ్గురు పురుషులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

టీడీపీ మద్దతుదారుడిపై దాడి

తాడిపత్రిటౌన్, మార్చి26: పట్టణంలోని టైలర్స్‌కాలనీలో మంగళవారం టీడీపీ మద్దతుదారుడు మౌలాలిపై వైసీపీ మద్దతుదారుడు మసూద్‌వలి దాడిచేశాడని పట్టణ పోలీసులు తెలిపారు. మౌలాలి వైసీపీలో ఉన్నప్పుడు మసూద్‌వలితో స్నేహంగా ఉండేవాడు. పదిరోజుల నుంచి మౌలాలి టీడీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. ఈ విషయమై మౌలాలిని మసూద్‌వలి నిలదీశాడు. ఇద్దరి మధ్య మాటమాటపెరిగి ఘర్షణకు దారితీసింది. మౌలాలిపై మసూద్‌వలి దాడిచేశాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

టెన్త్ పరీక్షకు 3,074 మంది గైర్హాజరు

అనంతపురం విద్య, మార్చి 26 : పదో తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 3,074 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మంగళవారం 142 పరీక్షా కేంద్రాల్లో బయాలజీ పరీక్ష నిర్వహించారు. రెగ్యులర్ విద్యార్థులు 31,330 మందికిగాను 30,944 మంది హాజరు కాగా 386 మంది గైర్హాజరయ్యారు. 5,057 మంది ప్రైవేట్ విద్యార్థులకుగాను 2,369 మంది హాజరు కాగా 2,688 మంది గైర్హాజరయ్యారు. డీఈఓ వరలక్ష్మి రెండు పరీక్షా కేంద్రాలు, ఏసీ గోవింద్ నాయక్ రెండు పరీక్షాకేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ 27 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

రూ. 2.20 లక్షల నగదు పట్టివేత

రాయదుర్గం రూరల్, మార్చి 26: పట్టణ సమీపంలోని గాలిమారమ్మ గుడి చెక్‌పోస్టు వద్ద గణాంక నిఘా బృందం అధికారులు వాహలను తనిఖీ చేస్తుండగా రూ. 2.20 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తహశీల్దార్ చిట్టిబాబు తెలిపారు. మంగళవారం చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీల్లో భాగంగా బస్సులు తనిఖీ చేయగా బెళుగుప్ప మండలం అంకంపల్లి గ్రామానికి చెందిన రైతు సాయికుమార్ రూ. 2.20 లక్షలు నగదును స్వాధీనం చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఈ నగదును అనంతపురం జిల్లా అధికారులకు చేరవేస్తున్నట్లు తెలిపారు.

రంగు పడింది..!

● ఆర్బీకేల కలర్ మార్పు ఖర్చు భారం ఏఓలపైనే..!

● ఎన్నికల కోడ్ అమలుతో తెలుపు కలర్ కవరింగ్ ..

అనంతపురం అర్బన్, మార్చి 26 : ఎన్నికల కోడ్ అమలైనా ఆర్బీకేలకు వైసీపీ రంగులు అలాగే ఉంచారంటూ ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన కథనంపై జిల్లా వ్యవసాయ యంత్రాంగం స్పందించింది. రైతు భరోసా కేంద్రాలకు పార్టీ రంగుల స్థానంలో తెలుపు రంగు వేశారు. అయితే రంగు మార్పు ఖర్చులు ఆయా మండలాల వ్యవసాయ అధికారులపైనే వేయడం విమర్శలకు దారితీస్తోంది. జిల్లా వ్యాప్తంగా 451 రైతు భరోసా కేంద్రాలున్నాయి. వీటిలో 280 ఆర్బీకేలను అద్దె భవనాల నుంచి ప్రభుత్వ సొంత భవనాల్లోకి మార్చారు. అప్పట్లో ఒక్కో ఆర్బీకేకు రంగులు వేసేందుకు రూ.15వేల నుంచి రూ.20 వేలు ఖర్చు చేశారు. ఈ లెక్కన రూ.67.65 లక్షలకుపైగా ఖర్చు చేశారు. తాజాగా ఎన్నికల కోడ్ అమలుతో పార్టీ రంగుల స్థానంలో తెలుపు కలర్ వేశారు. ఇందు కోసం ఒక్కో ఆర్బీకేకు రూ.5వేల నుంచి రూ.10వేలు ఖర్చు అవుతోంది. ఆయా ఆర్బీలకు తెలుపు కలర్ వేసేందుకు స్థానిక వ్యవసాయ అధికారులే ఖర్చు పెట్టుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఒక్కో అధికారికి రూ.50వేల నుంచి రూ.లక్ష దాకా భారం పడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం సొంత భవనాల్లో ఏర్పాటు చేసిన ఆర్బీకేలకు పార్టీ రంగులు వేయలేదు. అద్దె భవనాలన్నింటిలోనూ పార్టీ రంగులు వేశారు. ఆర్బీకేల్లో వైఎస్ఆర్ పేరును తొలగించారు. అద్దె భవనాలకు పార్టీ రంగులు వేయకుండా ఉంటే తమకు ఈ అవస్థలు వచ్చేవి కాదంటూ వ్యవసాయ అధికారులు నిట్టూరుస్తున్నారు.



కూడేరు మండలం మరుట్ల ఆర్బీకేకి తెలుపు రంగు వేసిన దృశ్యం



తిమ్మాపురం ఆర్బీకే భవనానికి వైఎస్ఆర్ పేరును తొలగించిన దృశ్యం

మైనార్టీలకు జగన్ తీరని ద్రోహం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీశ్

గుంతకల్లు, మార్చి 26: ముస్లింలకు వైసీపీ అధినేత జగన్ తీరని ద్రోహం చేశాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీశ్ పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీతో టీడీపీ ఎన్నికల పొత్తు పెట్టుకోవడం వల్ల మైనార్టీల హక్కులకు ప్రమాదం ఏర్పడుతుందని వైసీపీ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, నిజానికి కొన్ని ముస్లిం వ్యతిరేక చట్టాలకు మద్దతిచ్చి మైనార్టీలకు వైసీపీ తీరని ద్రోహం చేసిందన్నారు. పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) లోక్‌సభ, రాజ్యసభలో మద్దతు పలికింది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. రాజ్యసభలో తగిన బలంలేని బీజేపీ జగన్ చలవతో సీఏఏ, తదితర చట్టాలను ఆమోదింపజేసుకుందన్నారు. బీజేపీ ముస్లింలకు వ్యతిరేకంగా తెచ్చిన ప్రతి చట్టం ఆమోదం వెనుక వైసీపీ హస్తం ఉందని వెల్లడించారు. మైనార్టీలను దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చివేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ఓడించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా నాయకుడు బీ గోవిందు, డివిజన్ కన్వీనరు వీరభద్రస్వామి, నాయకులు బీ మహేశ్, గోపి, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్

బెంచీకి ఇద్దరు..

● పది పరీక్షల్లో నిర్లక్ష్యం ● డీఈఓ తనిఖీలో బట్టబయలు

అనంతపురం విద్య/కూడేరు మార్చి 26: పదో తరగతి పరీక్షల్లో సిబ్బంది నిర్లక్ష్యం బట్టబయలైంది. నిబంధనలకు విరుద్ధంగా చిన్న బెంచీపై ఇద్దరు విద్యార్థులతో పరీక్షలు రాయించడం ఆశ్చర్యం కలిగించింది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కూడేరు జడ్పీ హైస్కూల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి ఆకస్మిక తనిఖీలో ఎంఈఓ, ఇతర పరీక్షల సిబ్బంది నిర్వాహకం బట్టబయలైంది. అంత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు కూడేరు హైస్కూల్ 10వ తరగతి బయాలజీ పరీక్ష జరుగుతుండగా డీఈఓ ఆకస్మిక తనిఖీకి వెళ్లారు. పరీక్షలు జరుగుతుండగానే స్కూల్ సిబ్బంది ఒకరు గేటు తీసుకొని బయటకు టీ కోసం వెళ్లడాన్ని గమనించారు. డీఈఓ స్కూల్ దగ్గరకు వెళ్లగానే.. 'ఎవరు నువ్వు...? పరీక్షలు జరుగుతుండగా... ఎందుకు బయటకెళ్తున్నావు' అంటూ డీఈఓ వరలక్ష్మి ఆరాతీశారు. 'మేడం టీ కోసం బయటికెళ్తున్నా' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో డీఈఓ అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు కేవలం 3 గంటలు జరిగే పరీక్షా సమయంలో ఇలా సిబ్బందిని బయటకు పంపడం ఏంటంటూ మండిపడినట్లు తెలుస్తోంది. తర్వాత డీఈఓ పరీక్షా కేంద్రం గేటు వేయించి సెంటర్‌ను తనిఖీ చేశారు. అయితే పరీక్షా కేంద్రంలోని గదుల్లో చిన్న బెంచీలపై ఇద్దరేసి విద్యార్థులను కూర్చోబెట్టి పరీక్షలు రాయిస్తుండటం చూసి డీఈఓ విస్తుపోయారు. బెంచీకి ఒక్కరిని కూర్చోబెట్టి పరీక్షలు రాయించాల్సి ఉండగా... ఇద్దరిని కూర్చోబెట్టడం ఏంటని కూడేరు ఎంఈఓ చంద్రశేఖర్‌పై డీఈఓ మండిపడ్డారు. ఎంఈఓకు ఫోన్ చేసి తీవ్ర స్థాయిలో ఫైర్ అయినట్లు సమాచారం. ఎంఈఓ మండలంలో ప్రైవేట్ స్కూళ్లు తక్కువ ఉన్నాయని...? బెంచీల కొరత ఉందంటూ....తాను సర్దలేనంటూ... బుకాయించేలా సమాధానం చెప్పినట్లు సమాచారం. దీంతో డీఈఓ అనంతపురం, ఇతర మండలాల నుంచి ఎందుకు బెంచీలు సర్దుబాటు చేసుకోలేదని ప్రశ్నించినట్లు సమాచారం. ఎంఈఓ నిర్లక్ష్యంపై డీఈఓ జిల్లా పరీక్షల పరిశీలకులు, ఆర్‌జేడీ రాఘవరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.



కూడేరు జడ్పీ హైస్కూల్

ఇద్దరికి షోకాజ్ నోటీసులు

పదవ తరగతి పరీక్షల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కూడేరు ఎంఈఓ చంద్రశేఖర్, సెకెండరీ గ్రేడ్ టీచర్ అడవిరాజుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఏర్పాట్లపై శ్రద్ధ చూపనందుకు ఎంఈఓకు, పరీక్షా కేంద్రం నుంచి టీ కోసం స్టాఫ్‌ను బయటకు పంపడంపై అడవిరాజుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

కందికుంట వెంకటప్రసాద్



మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మార్చి 26: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గురువారం కదిరి పర్యటనను వస్తున్నారని, జయప్రదం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచార సభలను నిర్వహిస్తున్నారన్నారు. సాయంత్రం 5గంటలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి హెలికాప్టర్ ద్వారా చేరుకుని, అక్కడి నుంచి రోడ్ షో ద్వారా కాలేజీ, అంబేడ్కర్ సర్కిళ్ల మీదుగా పూలే సర్కిల్‌కు చేరుకుంటారని అన్నారు. 5.30 గంటలకు బహిరంగ సభ ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమానికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. జనసేన, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు భైరవప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి చంద్రబాబు పర్యటన జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- చంద్రబాబునాయుడు ప్రజాగళం సభను జయప్రదం చేయాలని నంబులపూలకుంట మండలకన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు కోరారు.
- చంద్రబాబునాయుడు ప్రజాగళం సభను జయప్రదం చేయాలని తనకల్లు మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

టీడీపీ అధికారంలోకి రావాలి

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



వైసీపీ నుంచి టీడీపీలో చేరినవారితో పల్లె

నల్లమాడ, మార్చి 26: బడుగు, బలహీనవర్గాలకు సంక్షేపథకాలు అందాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మండల కన్వీనర్ మైలే శివశంకర్ నివాసం వద్ద సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరంమండలపరిధిలోని రెడ్డిపల్లి, కొండకిందతండా, నల్లమాడ, వేళ్లమద్ది పంచాయతీలకు చెందిన వంద కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మట్టా రాజశేఖర్, క్రిష్టప్ప, తిరుపాల్, మల్లికార్జున, నాగరాజు, రమేష్, ఆదెప్ప, రమణమ్మ, సాయినాథ్, శ్రీరాములు, సాయి, రేవతి, ఆదిలక్ష్మీ, రమాదేవి, సాయికుమార్, ధనుంజయ, గంగాద్రి, నరసింహులుతోపాటు మహిళలు, యువత చేరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, బుట్టి నాగభూషణనాయుడు, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, సలాంఖాన్, గడ్డం రమణారెడ్డి, కులశేఖర్‌నాయుడు, శ్రీరాములు, మంజునాథ్‌రెడ్డి, మైలే రామచంద్ర పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు: ఎన్నికల్లో వైసీపీ గల్లంతు కావడం ఖాయమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలో రెండువందల కుటుంబాలు పల్లె రఘునాథరెడ్డి, టీడీపీ అభ్యర్థి సింధూరారెడ్డి, పల్లె వెంకటకృష్ణకిశోర్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్ సమక్షంలో చేరారు. పార్టీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచకపాలనకు చరమగీతం పాడాల్సిన రోజులు దగ్గరపడ్డాయన్నారు. సింధూరారెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమపట్ల చూపుతున్న ఆదరణ మరవలేనన్నారు. బొడ్డు జయన్న, శివశంకర్‌రెడ్డి, బొడ్డు భాస్కర్, బొడ్డు మల్లికార్జున, బొడ్డు శంకర్, బొడ్డు శివన్న, తొళ్ల నరసింహులు, నారాయణ, రామచంద్ర, అలీబాషా, షంషీర్, బాబావలీ, మామిళ్లకుంట్లపల్లికి చెందిన దుర్గా, కొండ, నరసింహులు, గంగాద్రి, ఆసాది రామస్వామి, దిగువపల్లి లక్ష్మీణ, గంగాద్రి, వెంకటరాముడు, చిన్న నరసింహులు, లక్ష్మణ, అంజనేయులు, వణుకువారిపల్లికి చెందిన మధు, నాగలక్ష్మీ, స్వర్ణలత, రమణ, గాజుకుంటపల్లి మనోహర్‌నాయుడు, రంగప్ప, రామచంద్ర, నరసింహ; క్రిష్టప్పతోపాటు పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శెట్టివారి జయచంద్ర, మాజీ జడ్పీటీసి పిట్టా ఓబులరెడ్డి, సర్పంచ్ రెడ్డిపల్లి శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, జనసేన మండల కన్వీనర్ మేకల ఈశ్వర్, బీజేపీ మండలాధ్యక్షులు సున్నంపల్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీకి పలువురి రాజీనామా

ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని మండిపాటు



మాట్లాడుతున్న సింగల్ విండో మాజీ డైరెక్టర్ వెంకటరమణారెడ్డి

గాండ్లపెంట, మార్చి 26: వైసీపీకి పలువురు మండల నాయకులు మంగళవారం రాజీనామా చేశారు. మండలకేంద్రంలోని సింగల్‌విండో మాజీ డైరెక్టర్ వెంకరమణారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ అభివృద్ధికి సహకరిస్తుందనుకున్నామని, అయితే వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కదిరి, రాయచోటి ప్రధాన రహదారి, హంద్రీనీవా కాలువలు, పలు హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతుందన్నారు. పంచాయతీనిధులు దారి మళ్లించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. కేంద్రం ఇస్తున్న చౌక బియ్యం కూడా రాష్ట్రం ఇస్తున్నట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో వైసీపీలో ఉండలేమని రాజీనామా చేయడం జరిగిందన్నారు. సమావేశంలో సింగల్ విండో మాజీ ప్రెసిండెంట్ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ సోముశేఖర్, బావాతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు


రొద్దం, మార్చి 26 : మండలకేంద్రంలోని నరసింహస్వామి దేవాలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని రొద్దకంపల్లికి చెందిన భక్తులు కదిరి పున్నమిని పురస్కరించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.



కోడ్ కూసినా ఆగని దాడులు

భయంభయంగా ఉద్యోగుల విధులు

గతంలో జరిగిన దాడులపై చర్యలు ఏవీ..?



ధర్మవరంరూరల్, మార్చి 26: వైసీపీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలతోపాటు అధికారులు సైతం దాడులకు గురవుతున్నారు. వారుచెప్పిన పనులు చేయకపోయినా, ప్రశ్నించినా, నిబంధనలు మేరకే పనిచేస్తామన్నా వారిపై ప్రభుత్వ కార్యాలయాల్లోనే దాడులకు తెగబడుతున్నారు. ఇదంతా జరుగుతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వైసీపీ వర్గీయుల ఆగడాలు మరింత పెచ్చుమీరుతున్నాయి. తమకు ఎదురేలేదన్నట్లుగా తాము చెప్పిందే వేదమన్నట్లుగా వైసీపీ నాయకులు ప్రేటేగిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రభుత్వ హయాంలో ప్రశ్నించిన సామాన్యుల నుంచి చెప్పినమాట వినని అధికారులకు వరకు దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడటం నేటికొచ్చినట్లుగా మాట్లాడటం పరిపాటైంది. దీంతో అధికారులు లోలోపలే కుంగిపోతు విధులు నిర్వర్తించే పరిస్థితి నెలకొంది. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా యథేచ్ఛగా కార్యాలయాల్లోకి దూరి అధికారులపై దాడులకు తెగబడుతుండటంతో విధులు ఎలా నిర్వర్తించేదంటూ అధికారులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో జరిగిన దాడులు, బెదిరింపులకు సంబంధించి చర్యలు తీసుకునివుంటే ఈ పరిస్థితులు దాపురించేవికాదని ఉద్యోగులు పెదవివిరుస్తున్నారు.

దాడుల్లో కొన్ని..

- ధర్మవరంలోని 26వ వార్డు సచివాలయ వీఆర్‌ఓ అశోక్‌పై అదేవార్డుకు చెందిన వైసీపీ వర్గీయుడు సాకే నరసింహులు సచివాలయంలోకి దూరి దాడిచేసి ఫర్నీచర్‌ను పగలగొట్టాడు. ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ వేశారని, తొలగించాలని చెప్పినందుకు వీఆర్‌ఓపై దాడికి తెగబడ్డాడు. వీఆర్‌ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.
- ధర్మవరం మండలంలోని తుమ్మల గ్రామానికి చెందిన ఆర్మీజవాన్ సమరపై జడ్పీవైస్‌ఛైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, అతడి అనుచరులు రాడ్లు, కట్టెలతో విచక్షణారహితంగా దాడిచేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో తుమ్మల గ్రామంలో సుధాకర్‌రెడ్డి కారును పక్కకు తీయాలని చెప్పినందుకు ఆర్మీజవాన్‌పై దాడిచేశారు. ఈ దాడి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. దాడిచేసిన వారిపై కేసు నమోదైంది.
- ధర్మవరం మున్సిపాలిటీ ఉద్యోగి క్రిష్ణపై ఆ వార్డుకౌన్సిలర్ జేసీబీ రమణ పట్టపగలే అందరూ చూస్తుండగా దాడిచేశాడు. మున్సిపల్ స్థలంలో అక్రమణలను తొలగించాలని నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన క్రిష్ణపై దౌర్జన్యం చేస్తూ బూతులు తిడుతూ కొట్టాడు. ఈ దాడికి సంబంధించిన వీడియో అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. కౌన్సిలర్‌పై కేసు నమోదైంది.
- ధర్మవరం పట్టణంలోని లోనికోటలో ఓ సచివాలయ ఉద్యోగిపై అదేవార్డుకు చెందిన వైసీపీ నాయకుడు, కౌన్సిలర్ భర్త తొండమాల రవి దాడికి యత్నించాడు.
- జనవరి 1న ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో వైఎస్సార్ విద్యార్థి సంఘం నాయకుడిగా చెప్పుకునే వినయ్‌తేజ్‌గౌడ్ తన అనుచరులు ద్విచక్రవాహనం నుంచి కిందపడి గాయాలు కావడంతో చికిత్స కోసం అక్కడున్న వైద్య సిబ్బందిపై వార్నింగ్‌లు ఇస్తూ చిందులు తొక్కారు. ఈ ఘటన జరిగినప్పుడు సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఒకానొక దశలో విధులు బహిష్కరించేందుకు సిబ్బంది సన్నద్ధమయ్యారు. అధికారపార్టీకి చెందినవారు కావడంతో ఆసుపత్రి ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవడంతో అప్పట్లో సిబ్బంది సర్దుకున్నారు.
- ఎమ్మెల్యే కేతిరెడ్డి ముఖ్య అనుచరుడు ముదిగుబ్బ మండలకన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి అదేమండలంలోని సర్వేయర్ అంజినాయక్‌పై ఓ భూమి విషయంలో తమకు తెలియకుండా సర్వేకు వెళ్లాడన్న నెపంతో ఫోన్‌లో నానాదుర్భాషలాడాడు. సర్వేయర్‌తోపాటు అప్పటి డిప్యూటీ తహసీల్దార్‌ను ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడిన ఆడియో అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తింది. అయినా లోలోపల మథనపడుతూ చేసేది లేక విధులు నిర్వర్తించాల్సి వచ్చిందని పలువురు ఉద్యోగులు బహిరంగంగానే చెబుతున్నారు.

పోలీసుల చర్యలు శూన్యం

అధికారులపై ఫోన్‌లలో బెదిరించినా, దాడులకు తెగబడినా బాధిత అధికారులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అయితే వారు కేసులు నమోదు చేస్తామని చెబుతున్నారే గానీ గట్టి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు లేకపోలేదు. అరెస్టులుచేయకుండా తూతుమంత్రంగా కేసులు కట్టి స్టేషన్ బెయిల్ ఇచ్చేసి మళ్లీ వారే పంచాయిలు పెట్టి కేసు వెనక్కితీసుకునేలా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దాడులు జరిగినా, బెదిరించినా వెంటనే ఆ నాయకులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లయితే ప్రస్తుతం దాడులు జరిగేవి కావని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలోనైనా పోలీసులు ఇటువంటి వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారమత్తులోనే వైసీపీ నాయకులు

ఎన్నికల కోడ్ కూసినా ఇంకా అధికారం ఉందనే మదంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉద్యోగుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని పలువురు అంటున్నారు. కోడ్ వచ్చినా కొంతమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాలకు వెళ్లి అధికారదర్పం ప్రదర్శిస్తున్నట్లు ఉద్యోగుల ద్వారా వినిపిస్తోంది.

సహించబోమంటున్న ఉద్యోగసంఘాలు

ఉద్యోగులపై ఇష్టానుసారంగా దాడులుచేస్తామంటే సహించేదేలేదని ఉద్యోగసంఘాలు అంటున్నాయి. తమ పరిధిలో విధులను నిర్వర్తిస్తామని ఎలాపడితే అలా ఇష్టానుసారంగా చేయాలంటే కుదరని తేల్చిచెబుతున్నారు. ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలానే చేస్తామంటే చట్టప్రకారం చర్యలకు వెనుకడబోమని ఉద్యోగసంఘాలు హెచ్చరిస్తున్నాయి.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి



మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి



పాల్గొన్న అధికారులు

గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్‌ను పూర్తిగా అరికట్టాలి

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలి

సమస్యాత్మక గ్రామాల్లో నిఘా పెంచాలి

నేర సమీక్షలో ఎస్పీ మాధవరెడ్డి

పుట్టపర్తి రూరల్, మార్చి 26: జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేవిధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ మాధవరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో నెలవారి నేరసమీక్ష జరిగింది. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గరపడేకొద్ది పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లపై నిఘా ఉంచాలని సూచించారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు నేర నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు. పోలీసు యంత్రాంగం బాధ్యతగా పనిచేస్తూ ఏదైనా సంఘటన జరిగితే వాస్తవాలను మీడియాకు వెల్లడించాలని తెలిపారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. నాకాబందీలు ముమ్మరం చేయాలన్నారు, పాతనేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ముందస్తుగా పోలీసు అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమస్యాత్మక గ్రామాల్లో కేంద్రబలగాలతో కవాతులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేవ్‌క్రైంలపై దృష్టి సారించి నేర ప్రవృత్తి ఉన్న వారిని బైండోవర్ చేయాలన్నారు. పోలింగ్‌రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. స్ట్రాంగ్‌రూంల దగ్గర సీసీ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. పోలింగ్‌రోజున సెంట్రల్‌పోలీసు బలగాలతో రూట్‌మొబైల్స్ స్ట్రైకింగ్ ఫోర్సులతో పెట్రోలింగ్, రాత్రి పూట గస్తీ విధులు నిర్వహించాలన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయాలన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయాలన్నారు. సాయంత్రం వేళల్లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి చెక్‌పోస్టులలో ఏవైనా పట్టుబడితే సంబంధిత ఇన్‌కంటాక్స్ అధికారులకు, ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. సీవిజిల్ యాప్‌లో ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. పేకాట గ్యాంబ్లింగ్‌లపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఎన్నికల కమిషన్ నియమాలకు లోబడి అందరూ పనిచేసి నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, డీఎస్పీలు కన్జక్షన్, వాసుదేవన్, శ్రీలత, బాబ్జిజాన్‌సైదు, దిశా డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్పీ సీఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సైబర్‌క్రైం సీఐ హేమంత్‌కుమార్, ఎలక్షన్ సెల్ సీఐ విక్రమ్, ఎస్సై ప్రదీప్ ఎసింగ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి



లారీ ఢీకొనడంతో దెబ్బతిన్న ఆటో



ధనుంజయరెడ్డి (ఫైల్)

ధర్మవరం, మార్చి 26: రోడ్డు పక్కన ఆగి ఉన్న ఆటోను వెనుక వైపునుంచి లారీ వేగంగా ఢీకొనడంతో ఆటో డ్రైవర్ ధనుంజయరెడ్డి(40) మృతిచెందినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన ధనుంజయరెడ్డి కూరగాయల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ప్రతిరోజు ధర్మవరానికి ఆటోలో వచ్చి కూరగాయలను కొనుగోలు చేసి తిరిగి గ్రామానికి వెళ్లి వ్యాపారం చేసుకునేవాడు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున కూరగాయల కోసం ఆటోలో ధర్మవరానికి వచ్చాడు. పట్టణంలోని మార్కెట్‌యార్డ్ వద్ద ఉన్న పెట్రోల్ బంకు వద్దకు డీజిల్ వేయించుకోవడానికి వెళ్లాడు. రోడ్డు పక్కన తన ఆటోను ఉంచాడు. తాడిపత్రి నుంచి లారీ వేగంగా దూసుకువచ్చి రోడ్డు పక్కన ఉన్న ఆటోను వెనుక వైపు ఢీకొంది. ప్రమాదంలో ఆటోలో ఉన్న ధనుంజయ అక్కడిక్కడే మృతిచెందాడు. లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. టూటౌన్ పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

కౌలురైతు మృతి

ధర్మవరం/రూరల్: ధర్మవరం మండలం ఉప్పునేసనపల్లి గ్రామానికి చెందిన రైతు సాయినాథ్(47) సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సాయినాథ్ ఐదేళ్లక్రితం బెంగళూరుకు వలస వెళ్లాడు. అక్కడ చిక్‌నల్లిలో లోకేశ్‌కు చెందిన ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో తన చిన్నకుమార్తె బేబిని స్కూల్ నుంచి తన ద్విచక్రవాహనంలో పిలుచుకుని వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. ప్రమాదంలో సాయినాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందినట్టు బంధువులు తెలిపారు.



సాయినాథ్ (ఫైల్)

బీజేపీ టిక్కెట్ గోనుగుంట్లకే ఇవ్వాలి

పార్టీ నాయకులు, కార్యకర్తల డిమాండ్

ధర్మవరం, మార్చి 26: మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు ధర్మవరం నియోజకవర్గ టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ధర్మవరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తమ నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ 2014-19 మధ్య ఎమ్మెల్యేగా ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని అన్నారు. నియోజకవర్గంలో ఫ్యాక్షన్ లేకుండా, శాంతిని నెలకొల్పారని అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గ ప్రజలు గోనుగుంట్ల సూర్యనారాయణనే కోరుకుంటున్నారని అన్నారు. స్థానికేతరుడికి పొరపాటున కూడా టిక్కెట్ ఇవ్వవద్దని పార్టీ పెద్దలను కోరుతున్నామని అన్నారు. ర్యాలీలో బీజేపీ నాయకులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, గొట్లూరు చంద్ర, బోయనపల్లి సుజాత, గరుగు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు,కార్యకర్తలు

ఇదేంది సారూ..!

పాఠశాల సామగ్రి విక్రయానికి హెచ్‌ఎం యత్నం

కదిరిఅర్బన్, మార్చి 26: మండలంలోని సున్నపుగుట్టతండా ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు కింద మంజూరైన ఇనుప కడ్డీలను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు సోమవారం రాత్రి అమ్మడానికి ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఉన్నతాధికారులు, పాఠశాల యజమాన్యం కమిటీ అనుమతులు లేకుండా అమ్మడానికి ఎలా ప్రయత్నిస్తారని అడ్డుకున్నారు. నాడునేడు పనులు ముగిశాయని, మిగిలిన కడ్డీలను జెతఅమ్మాలని చెప్పినట్లు ప్రధానోపాధ్యాయులు సమాధానమిచ్చారు. దీనిపై ఎంఇఓ చెన్నక్రిష్ణ దృష్టికి తీసుకెళ్లగా బుధవారం పాఠశాలను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు

ధర్మవరంరూరల్, మార్చి 26: ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ధర్మవరం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఉచిత విద్యతోపాటు ఇంగ్లీష్‌లో బోధన ఉంటుందన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదోతరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజిస్ట్రేషన్ రూల్స్ ప్రకారం ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150లు, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200లు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి మే 22లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీవీ ఎంపిక పట్ల హర్షం

పుట్టపర్తి, మార్చి 26: టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా వడ్డెర సామాజికవర్గానికి చెందిన బీవీ వెంకటరాముడును నియమించడంపై మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీవీ సేవలను గుర్తించి అధిష్ఠానం పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు.

ఓబుళదేవరచెరువు: బీవీ వెంకటరాముడు ఎంపిక పట్ల జిల్లా వడ్డెర సంఘం సాధికారిత కమిటీ ప్రణాళిక కార్యదర్శి పీట్ల సుధాకర్, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి జెరిపిటి అంజనప్ప హర్షం వ్యక్తం చేశారు.

కొత్తచెరువు: వెంకటరాముడుకు అవకాశం కల్పించినందుకు వడ్డెర్ల తరపున చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని పట్టణ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు తెలిపారు.

బత్తలపల్లి: బీవీ వెంకటరాముడు ఎంపికపట్ల బత్తలపల్లి వడ్డేర సంఘం నాయకులు ప్రతాప్, గంగయ్య, ప్రశాంత్ హర్షం వ్యక్తం చేశారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న పోలీసులు

ఓబుళదేవరచెరువు, మార్చి 26: మండలంలోని గాజుకుంటపల్లి వద్ద మంగళవారం ఎస్ఐ వంశీకృష్ణ వాహనాలు తనిఖీ చేశారు. ఎన్నికల ముందస్తు చర్యల్లో భాగంగా వాహనాలు తనిఖీచేస్తున్నట్లు చెప్పారు. ఎస్ఐతోపాటు ఏఎస్ఐలు కిషోర్‌రెడ్డి, రమణారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన కాటమయ్యస్వామి తేరు

బత్తలపల్లి, మార్చి 26: మండలంలోని సంజీవపురం కాటమయ్యస్వామి తేరు ఘనంగా ముగిసింది. మంగళవారం జిల్లా నలమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఉత్సవ ప్రభ తిరిగి ముష్టూరు గ్రామానికి ఊరేగింపుగా తరలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వ్యక్తి ఆత్మహత్య

ఓబుళదేవరచెరువు, మార్చి 26: తాగుడుకు బానిసై సోమవారం రాత్రి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. మండలంలోని వీరప్పగారిపల్లికి చెందిన ఇడుగొట్టు భూపతి(36) తాగుడుకు బానిసై భార్య అశ్వినితో రోజు గొడవపడేవారన్నారు. సోమవారం రాత్రి భార్య ఆరుబయట నిద్రిస్తుండగా భూపతి ఇంటిలోనికెళ్లి సిలింగ్‌ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బత్తలపల్లి, మార్చి 26: మండలంలోని దంపేట్ల వద్ద పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం వచ్చిన సమాచారం మేరకు దాడిచేసి ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 13, 150లు, ఆరు బైకులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

బీజేపీలోకి చేరిక

ధర్మవరం, మార్చి 26: పట్టణానికి చెందిన బోనాల మారుతి గోవిందప్రసాద్ మంగళవారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పురందేశ్వరి బోనాల మారుతిగోవిందప్రసాద్‌కు పార్టీ కండువా వేసి పార్టీకి సాదారంగా ఆహ్వానించారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో నరసింహస్వామి

రొద్దం, మార్చి 26: మండలకేంద్రంలోని నరసింహస్వామి దేవాలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని రొద్దకంపల్లికి చెందిన భక్తులు కదిరి పున్నమిని పురస్కరించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

'పది' పరీక్షకు 65 మంది గైర్హాజరు

గోరంట్ల, మార్చి 26: పట్టణంలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న పది పరీక్షలకు మంగళవారం 65మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. మండలంలోని 1270మందికిగాను 1205మంది పరీక్షలు రాశారు. శ్రీవివేకానంద పాఠశాలలో 10మంది, శ్రీచైతన్య ఏ - సెంటర్‌లో 13మంది, బీ సెంటర్ లో ఐదుగురు, న్యూమాంటిస్సోరిలో 20మంది, ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో 17మంది పరీక్షకు గైర్హాజరయ్యారు.

ఐఎఫ్‌పీ ప్యానల్ ధ్వంసంపై విచారణ

లేపాక్షి, మార్చి 26 : స్థానిక ప్రభుత్వ ఓరియంటల్ పాఠశాలలోని ఐఎఫ్‌పీ ప్యానల్‌ను శనివారం ధ్వంసం చేశారని పత్రికల్లో వచ్చిన వార్తలపై డీఈఓ మీనాక్షి స్పందించారు. ఆమె మంగళవారం పాఠశాలకు వచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఐఎఫ్‌పీ ప్యానల్ ధ్వంసం చేశారన్నారు. సీసీ కెమెరాల ద్వారా ధ్వంసం చేసిన వారిని గుర్తిస్తామని తెలిపారు. దీనిపై విచారణ నిమిత్తం బుధవారం ఆర్‌జేడీ లేపాక్షికి రానున్నట్లు తెలిపారు. డీఈఓ వెంట ఎంఈఓ నాగరాజునాయక్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో అర్చకుడి మృతి

హిందూపురం అర్బన్, మార్చి 26: పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ అర్చకుడు పవన్(29) గుండెపోటుతో మరణించాడు. ఆయన మంగళవారం ఉదయం ఆలయంలో పూజలు ముగించుకొని ప్రాంగణంలోని ఇంటికెళ్లాడు. ఛాతీలో నొప్పిగా ఉందని పడుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఇంత చిన్న వయస్సులోనే గుండె పోటుతో మరణించడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుటుంబ సభ్యులకు అదృశ్యమైన వ్యక్తి అప్పగింత

పెనుకొండ రూరల్, మార్చి 26 : నాలుగు రోజుల కిందట అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యమైనట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ దాదాపీర్ తెలిపిన మేరకు.... మండలం లోని కొండంపల్లికి చెందిన రవి ఈనెల 22న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అయితే తిరిగిరాలేదు. దీంతో అతడి భార్య ప్రవళ్లిక పెనుకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. అందలో భాగంగా సోమవారం రాత్రి 10గం టల సమయంలో రవి పెనుకొండ రైల్వే స్టేషన్‌లో రవి రైలు ఎక్కుతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అధైర్యపడకండి అండగా ఉంటాం : గుండుమల



శ్రీనివాసులు కుటుంబసభ్యులను ఓదారుస్తున్న గుండుమల తిప్పేస్వామి

మడకశిర రూరల్, మార్చి 26: అధైర్యపడకండి టీడీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. మండలంలో మెళవాయి పంచాయ తీ కేంద్రంలోని చౌడేశ్వరీ ఆలయపూజారి శ్రీనివాసులు గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న గుండుమలతిప్పేస్వామి మంగళవారం ఆగ్రామానికి వెళ్లి శ్రీనివాసులు భౌతిక కాయంపై పూలమాలు వేసి నివాళులర్పించారు. కుంటుంబసభ్యులను ఓదార్చారు. టీడీపీ నాయకులు శ్రీనివాసమూర్తి, లక్ష్మీనారాయణ, నాగరాజు, నరేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం



అగ్నిప్రమాదంతో దగ్ధమైన ఇల్లు

పెనుకొండ రూరల్, మార్చి 26: నగర పంచాయతీ పరిధిలోని ఇస్లాపురంలో సోమవారం అర్ధరాత్రి బోయ నరసింహులు ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో దాదాపుగా రూ.1.5లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు బోయ నరసింహులు, భార్య ఓబుళమ్మ తెలిపారు. వారు తెలిపిన మేరకు... కదిరి పున్నమి సందర్భంగా సోమవారం ఇంట్లో దీపాలు వెలిగించి కుటుంబ సభ్యులందరూ బయట నిద్రిస్తున్నారు. అయితే రాత్రి 11గంటల సమ యంలో ఉన్నట్టుండి ఇంట్లో నుంచి మంటలు వ్యాపించాయి. వాటిని ఆర్పేందుకు చుట్టు పక్కలవారు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, నగదు, కాలిపోయి రూ.1.5లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకుని అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోగా ఇల్లు పూర్తిగా కాలిపోయింది. అధికారులు స్పందించి నష్టపోయిన తమకు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.

విభేదాలు వీడి పార్టీని గెలిపించుకుందాం

టీడీపీ ఎంపీ అభ్యర్థి బీకే



సమావేశంలో మాట్లాడుతున్న బీకే పార్థసారథి

పెనుకొండ, మార్చి 26 : అభ్యర్థుల కంటే పార్టీ ముఖ్యమని టీడీపీ హిందూపురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తల్లో ఏవైనా వ్యక్తిగత విభేదాలుంటే వాటిని విడనాడి, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే మన ధ్యేయమన్నారు. పెనుకొండలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం టీడీపీ నియోజకవర్గ స్థాయి స మన్వయకమిటీ సమావేశాన్ని బీకే అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నియో జకవర్గ పరిశీలకుడు డాక్టర్ నరసింహరావు, నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా బీకే మాట్లాడుతూ... రాబోవు ఎన్నికల కురుక్షేత్రంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడై పోరాడినప్పుడే జగన్ రాక్షస పాలనను అంతమొందించవచ్చన్నారు. కార్యకర్తల్లో, నాయకుల్లో ఎలాంటి చిన్న అపోహలున్నా వాటిని విడనాడి పార్టీ విజయానికి తప్పకుండా పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో కష్టపడే నా యకులు, కార్యకర్తలను పక్కనబెట్టి ఇటీవల కొత్త నాయకులు పుట్టుకొస్తున్నారన్నారు. పార్టీకోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రతి మండలం, గ్రామ పంచాయతీల్లో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారానే సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించాలన్నారు. తమ పార్టీ యూజ్ అండ్‌త్రో కాదని, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. సవిత మాట్లా డుతూ పెనుకొండ నియోజకవర్గం టీడీపీకి కంచుకోట అన్నారు. ఇక్కడి ప్రజలు పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నంటే ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో మళ్లీ పెనుకొండలో పార్టీ జెండా రెపరెపలాడాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం మండలాలవారీ గా సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

ముస్లింల సంక్షేమానికి టీడీపీ కృషి: సవిత



మైనార్టీ మహిళలకు సూపర్‌సిక్స్ పథకాలు వివరిస్తున్న సవిత

పెనుకొండ టౌన్, మార్చి 26 : ముస్లింల సంక్షేమానికి టీడీపీ ప్రత్యేక కృషి చేస్తుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత పేర్కొన్నారు. ఆమె మంగళవారం టీడీపీ, జనసేన నాయకులతో కలిసి పట్టణంలోని 14, 15 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ క్రమంలో బీడీ కార్మికులు సమస్యలను ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక పథకాలతో బీడీ కార్మికులను ఆదుకుంటుందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో ప్రగతిపథంలో నెంబర్1గా ఉన్న ఏపీని ఈ దుర్మార్గ ముఖ్యమంత్రి జగన్ డ్రగ్స్‌కు క్యాపిటల్‌గా మార్చేసి పరువు తీశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. టీడీపీ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సమానంగా పథకాలు ఉంటాయన్నారు. అలాగే వైసీపీ కుట్రలను ప్రజలు సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆమె పిలుపునిచ్చారు.

టీడీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత సూచించారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో ఆమె మంగళవారం క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. టీడీపీ విజయానికి అంద రూ కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. నాయకులు రెడ్డివారి మంజునాథ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్

గుడిబండ, మార్చి 26 : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని శంకరగల్లు గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్రం అన్నివిధాలా వెనుకబడిపోయిందని విమర్శించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అనంతరం రాళ్లపల్లి, శంకరగల్లు పంచాయతీల్లో పర్యటించారు. రాళ్లపల్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకరగల్లు రామాంజి తదితరులు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. వారికి ఆయన పార్టీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర వక్కలిగ సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప, మాజీ ఎంపీపీ, నాయకులు ఎస్‌హెచ్‌రాయుడు, క్రిష్ణమూర్తి, హనుమంతరాయప్ప, మందలపల్లి మారేగౌడ తదితరులు పాల్గొన్నారు.

నేడు నాయకనహట్టి తిప్పేస్వామి భజన కార్యక్రమం

రొళ్ల, మార్చి 26: మండలంలోని మల్లినమడుగు బసవేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం నాయకనహట్టి తిప్పేస్వామి భజన కార్యక్రమాన్ని చిత్తానక్షత్రంలో నిర్వహిస్తున్న భజనమండలి సభ్యులు, గ్రామప్రజలు తెలిపారు. ఈభజన కార్యక్రమానికి వివిధ రకాల వాయిద్యాలు ఏర్పాటు చేసినట్లు బసవేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురి చేరిక



పెద్దన్నపల్లిలో టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు

చిలమత్తూరు, మార్చి 26: హిందూపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ పనితీరును గుర్తించి వైసీపీ నుంచి టీడీపీలోకి చేరుతున్నట్లు పలువురు యువకులు పేర్కొన్నారు. మండలంలోని శెట్టిపల్లి పంచాయతీ పెద్దన్నపల్లి, తిమ్మాడపల్లిల్లో మంగళవారం టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దన్నపల్లిలో పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరా రు. వారికి శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మినీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. నాయకులు గ్రీన్‌పార్కు నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, మాజీ సర్పంచ్ నారాయణప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా అవకాశమివ్వండి

నారా లోకేశ్‌ను కోరిన అంబికా



లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అంబికా

హిందూపురం, మార్చి 26 : పార్టీ కోసం ఎంతగానో కృషిచేస్తు న్నానని, తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశమివ్వాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కోరినట్టు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు మంగళవారం ఉదయం ఉండవల్లిలో లోకేశ్‌ను కలిశానన్నారు. ఈ సందర్భంగా.. రెండుసార్లు బాలకృష్ణ విజయానికి తనవంతు పనిచేశానని మిమ్మల్నే నమ్ముకుని పార్టీలో కీలకంగా పనిచేస్తున్నానని విన్నవించానన్నారు. ఈ సారి తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం అనంతపురం ఇంకా ఖరారు కాలేదుకాబట్టి ఆసీటు తప్పకుండా ఇప్పించాలని సామాజికవర్గ పరంగా కూడా పార్టీకి మేలు చేకూరుతుందని తెలిపానన్నారు. అన్నివిధాలా ఆలోచించి తనకు న్యాయం చేయాలని కోరిన ట్లు తెలిపారు. దీనికి స్పందించిన లోకేశ్ చంద్రబాబుతో, బాలకృష్ణతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు అంబికా తెలిపారు.

మండుతున్న ఎండలు

- నిర్మానుష్యంగా రోడ్లు



జన సంచారం లేక లేపాక్షి రోడ్డు ఇలా...

హిందూపురం అర్బన్, మార్చి 26: ప్రస్తుతం వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10 గంటలు దాటితే బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. ఉయాన్నే పనులు ముగించుకొని ఇంటికి చేరుతున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు కాలు పెట్టడానికి జంకుతున్నారు. మార్చి నెలలోనే ఇంతగా ఉంటే ఇక ఏప్రిల్, మే నెలల్లో ఏ విధంగా వేడిని భరించాలో అంటూ భయపడుతున్నారు. ఉక్కుపోతతో జనం విలవిల్లాడుతున్నారు. పట్టుమని 10 నిమిషాలైనా ఎండలో ఉండలేకపోతున్నారు. సమయం దొరికితే చాలు చెట్టు నీడకో, గోడల నీడకో చేరుతున్నారు. ఇలాంటి సమయంలో ట్రాఫిక్ స్తంభిస్తే వారి అవస్థలు వర్ణనాతీతం. మధ్యాహ్న సమయంలో అయితే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. కొబ్బరినీరు, శీతల పానీయాలు, కర్బూజాలు, పుచ్చకాయల వ్యాపారం జోరందుకుంది. జాగ్రత్తలు పాటించకుంటే వడదెబ్బకు గురికావాల్సిందే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

జాగ్రత్తలు పాటించకుంటే ఇబ్బందులే..!

ఎండ వేడిమి నుంచి రక్షణ పొందాలంటే జాగ్రత్తలు పాటించాలి. తప్పని సరి అయితే తప్ప ఎండలో సంచరించరాదు. చిన్న పిల్లలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండకు వెళ్లాల్సి వస్తే కాటన్ దుస్తులు ధరించాలి. నెత్తిమీద టోపి లాంటిది ఉంచుకోవాలి. సాధ్యమైనంత వరకు ఎక్కువ నీరు తాగతూ ఉండాలి. నీటి శాతం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకోవడం మంచిది. చిన్న పిల్లలకైతే చల్ల నీటితో ఒళ్లు తుడువాలి. అస్వస్థతకు గురి అయినట్లయితే అలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. చిన్న పిల్లలు మజ్జిగ, కొబ్బరి బోండం, ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

- శివకుమార్, డిప్యూటీ సివిల్ సర్జన్

ఉమ్మడి అభ్యర్థికి మెజార్టీ తెప్పించాలి

జనసేన పురం నాయకులతో ఆ పార్టీ నేత నాగబాబు



నాగబాబును కలిసిన జనసేన పార్టీ పురం నాయకులు

హిందూపురం, మార్చి 26 : వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులుగా పోటీలో ఉన్నవారు భారీ మెజార్టీ సాధించేలా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ నేత నాగబాబు పిలుపునిచ్చారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఉదయం తనతోపాటు పార్టీ చిలమత్తూరు మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, కొల్లకుంట శేఖర్, చక్రవర్తి లోకేష్, బాలాజీ నాగబాబును కలిశారన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో ఆయన మాట్లాడుతూ... పొత్తులో భాగంగా పురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణకు మంచి ఎమజార్టీ వచ్చేలా పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీకి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ జనసేన పార్టీ నాయకులు ఎన్నికల సందర్భంలో విభేదాలు విడనాడి, పార్టీ ఓటు చీలనీయకుండా చూడాల్సిన బాధ్యత ఉంద న్నారు. ఈ సందర్భంలో జనసేన పార్టీ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసుల గురించి ఆరాతీశారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అందరికీ న్యాయం చేస్తారని నాగబాబు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

చింతచెట్ల నరికివేత

పట్టించుకోని అధికారులు



రహదారి పక్కనే నేలకొరిగిన చింతచెట్లు

లేపాక్షి, మార్చి 26 : పర్యావరణాన్ని పరిరక్షించే పచ్చని చింతచెట్లను రియల్ వ్యాపారులు యథేచ్ఛగా నరికేస్తున్నారు. కట్టడి చేయాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఎనిమిది చింతచెట్లను సోమవారం రాత్రి నేలమట్టం చేశారు. చుట్టూ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా చింతచెట్లను నేలమట్టం చేయడంతో ఈ సంఘటన చర్చనీయాంశమైంది. పరిరక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక్కడ వెంచర్‌లు ఏర్పాటు చేయడానికే ఆ చెట్లను నరికేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్నిచెట్లను నరికినా అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టి వదిలేస్తుండటంతో చెట్లను యథేచ్ఛగా నేలమట్టం చేస్తున్నా రని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సూచనలతోనే నేలమట్టం చేశారని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెట్లను నరికేసిన వ్యక్తులకు కఠిన శిక్షలు పడేలా కేసు నమోదు చేయాలని వృక్ష ప్రేమికులు అంటున్నారు.

ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

మడకశిరటౌన్, మార్చి 26: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను మంగళవారం బాలాజీనగర్‌లోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి తదితరుల ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఐదు మండలాల మండల కన్వీనర్లు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు యువత నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు తదితరులు ఉన్నారు.

గుడిబండ: మండలంలోని కల్లురొప్పం గ్రామంలో మంగళవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న తదితరుల ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాండురంగప్ప, ఎస్‌హెచ్‌రాయుడు, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్



న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్, మార్చి 26: న్యాయవాదుల సంఘం పురం నూతన అధ్యక్షుడిగా రాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. పట్టణంలో మంగళవారం జరిగిన ఎన్నికల్లో రాజశేఖర్ నాలుగు ఓట్ల తేడాతో గెలుపొందారు. అధ్యక్ష పదవి కోసం రాజశేఖర్, వన్నూరప్ప, గోపాల్ పోటీ పడ్డారు. రాజశేఖర్‌కు 47 ఓట్లు రాగా, వన్నూరప్పకు 40 ఓట్లు, గోపాల్‌కు 20 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది రామారత్నం వ్యవహరించారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా జీ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా మురళి, ఆంజనేయులు, సంతోషికుమారి, హెచ్‌కే వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఈశ్వరప్ప, గ్రంథాలయ ఇన్‌చార్జ్‌గా రవీంద్ర, మీడియా కో ఆర్డినేటర్‌గా ఫణిభూషణ్‌ను ఎన్నుకున్నారు. అదే విధంగా రామారత్నం శాస్త్రి, శ్రీరాములు, సిద్దు, బీవీ రంగారెడ్డి, నాగభూషణ్ రావు, రామచంద్రారెడ్డి, హిదయతుల్లా, కళావతిలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యలను ఘనంగా సన్మానించారు.

ఏప్రిల్ 17న జిల్లాస్థాయి ఎద్దులబండ్ల పోటీలు

గోరంట్ల, మార్చి 26: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని కరావులపల్లి తండా ఆంజనేయస్వామి ఆలయం వద్ద జిల్లాస్థాయి ఎండ్లబండ్లపోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు శంకర్‌లాల్‌నాయక్ తెలిపారు. ఏప్రిల్ 17న ఎడ్లబండ్లపోటీలు నిర్వహిస్తున్నట్లు, ఆలయం వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా ప్రతియేటా శ్రీరామనవమికి వినోద కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. జిల్లా స్థాయి ఎడ్లబండ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.60వేలు, రెండో బహుమతి రూ.50వేలు, మూడో బహుమతి రూ.40వేలు, నాల్గోవ బహుమతి రూ.30వేలు, ఐదో బహుమతి రూ.20వేలు నగదు అందిస్తామన్నారు. ఆసక్తిగల రైతులు సెల్ ఫోన్ నంబర్లు 9912187783, 9000895664 కు సంప్రందించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో గంపల రమణారెడ్డి, పాలే జయరాంనాయక్, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, ముసలిరెడ్డి, వాసునాయక్, రాజేష్‌నాయక్, బీలునాయక్, బాబునాయక్ తదితరులున్నారు.

మంత్రి అండతో రెచ్చిపోతున్న వైసీపీ నాయకులు

- కోర్టులో ఉన్న వివాదాస్పద భూముల్లో దౌర్జన్యంగా పనులు
- ఆవేదన వ్యక్తం చేసిన రైతు దత్తాత్రేయ

పెనుకొండ రూరల్, మార్చి 26: రెండు నెలల నుంచి మంత్రి ఉష అండదండలతో పెనుకొండలో వైసీపీ నాయకులు భూకబ్జాలు, దౌర్జన్యాలతో రెచ్చిపోతున్నారని మండలంలోని వెంకటరెడ్డిపల్లికి చెందిన రైతు దత్తాత్రేయ మంగళవారం వాపోయాడు. హైకోర్టులో విచారణ జరుగుతున్న వివాదాస్పద భూమిలో... వైసీపీ నాయకులు తమకు అధికార పార్టీ అండదండలున్నాయని ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దత్తాత్రేయ మంగళవారం మీడియా ఎదుట మాట్లాడుతూ... పెద్దచెరువు కట్ట ఆంజనేయస్వామి ఆలయం వద్ద యర్రమంచి పొలం సర్వే నంబరు 68లో 62.70ఎకరాలు భూమి ఉందన్నారు. ఇందులో నలుగురు డైక్లాండ్ పట్టాదారులున్నారు. ఈ భూమిలో తమకు రావాల్సిన 39ఎకరాల కోసం కొన్నేళ్లుగా హైకోర్టులో పోరాడుతున్నామన్నారు. గత యేడాది సర్వేనంబరు 68లో యథాస్థితిగా భూమి ఉంచాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసిందన్నారు. అయితే మంత్రి ఉష అండదండలతో డైక్లాండ్ హక్కుదారుడైన ఒకవర్గానికి చెందిన రవీంద్రరెడ్డి, భూరెడ్డి వెంకటరామిరెడ్డి కొంత మంది వైసీపీ నాయకులతో కలిసి హైకోర్టు ఉత్తర్వులు లెక్కచేయకుండా 20ఎక్స్‌కవేటర్లు పెట్టి వివాదాస్పద భూమిలో చదును చేసే పనులు చేస్తున్నారన్నారు. తాము అక్కడికి వెళ్లి పనులను అడ్డుకున్నామన్నారు. దీంతోవారు తమపై దాడికి ప్రయత్నించగా కియ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.